వైద్యులు అందుబాటులో ఉండాలి

- జిజిహెచ్‌లో ఆరోగ్యశ్రీ అమలు మరింత పెరగాలి - సమీక్షా సమావేశంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ధన్వంతరి సమావేశ మందిరంలో వివిధ విభాగాల హెచ్ఓడిలు, ప్రొఫెసర్స్, వైద్య సిబ్బందితో ఆస్పత్రుల్లో వైద్య సేవలు, ఆరోగ్యశ్రీఅమలు, వైద్య పరికరాలు, సిబ్బంది అవసరంతదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల హాజరు చాలా ముఖ్యమని తెలిపారు. ఆయా విభాగాల అధిపతులు వారి విభాగాల్లో పిజిలు, హౌస్ సర్జన్‌లు, ఇతర వైద్య సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా, ప్రజలకు సరైన వైద్య సేవలు అందిస్తున్నారా అన్న విషయాలపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. నిన్న ఓపి కౌంటర్‌కు కొంతమంది వ్యక్తులను పంపించి ర్యాండమ్‌గా చెక్ చేయించారని, అక్కడ పిజిలు, హౌజ్ సర్జన్, డాక్టర్లు అందుబాటులో లేరని, స్టాఫ్ నర్స్ ఒపి రాసి ఇచ్చారని, స్టాఫ్ నర్స్‌కు ఒపి రాసి ఇచ్చే అధికారం ఉంటుందా అని కలెక్టర్ వైద్యాధికారులను ప్రశ్నించారు. అదే విధంగా ప్రిస్క్రిప్షన్‌లో రాసిన మెడిసిన్స్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ బయట మెడికల్ షాపులో తీసుకొమ్మని పంపించారన్నారు. టెస్ట్ లకు, మందులకు బయటకు పంపొద్దని చెప్పామన్నారు. ఇకపై ఇలా జరక్కూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మందులు, టెస్ట్‌లు బయటకు రాయకూడదని, హెచ్ఓడి లు వైద్యుల హాజరుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఆస్పత్రిలో ఉన్న వ్యర్థ పదార్థాలను కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులకు సరైన సమయానికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి మంచి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో రూ. కోట్ల ఖర్చు చేసి ప్రైవేట్ ఆస్పత్రులలో అందుబాటులో లేని పరికరాలు కూడా ప్రభుత్వ ఆస్పత్రులలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నప్పటికీ కూడా ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ప్రైవేట్ ఆస్పత్రులలోనే ఎక్కువ కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. పిహెచ్‌సిలలో సిబ్బంది కొరత లేదని, అయినా కూడా ప్రసవాలు చేయలేక పోతున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిజిహెచ్ లో ఆరోగ్యశ్రీ కింద నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తున్నామని ఆయా విభాగాల అధిపతులు కలెక్టర్‌కు వివరించారు. బాగా చేస్తున్నామని తృప్తి పడవద్దని, మనం చేస్తున్నది కొంచెమే నని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ కింద ఎక్కువ కేసులు చేయాలని, క్లెయిమ్స్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ విభాగాలలో వైద్య పరికరాలు, మౌలిక వసతులు, డాక్టర్లు ఎంతమంది ఉన్నారు అని హెచ్ఓడిలను అడిగి తెలుసుకున్నారు. న్యూరాలజీ విభాగంలో బేసిక్ స్ట్రోక్ యూనిట్, క్వాలిఫైడ్ న్యూరాలజిస్ట్, న్యూరో సర్జన్, ఫిజియథెరపిస్టు, ఎలక్ట్రో ఫిజియాలజిస్ట్ అవసరం ఉందని న్యూరాలజీ హెచ్ఓడి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అన్ని విభాగాల అధిపతులు అవసరమైన పరికరాలు,వైద్యుల అవసరం గురించి వివరించారు..ఈ వివరాలన్నీ తనకు నోట్ రూపంలో అందచేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య పరికరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటానని, వైద్యుల నియామకాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని కలెక్టర్ తెలిపారు. గత హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో నిర్ణయించిన విధంగా చేపట్టాల్సిన మెయింటినెన్స్ పనులు ఎంతవరకు వచ్చాయని ఎపిఎస్ఎమ్ఐడిసి ఇఇ శివకుమార్‌ను ఆరా తీశారు. రూ.3 కోట్లు మెడికల్ కళాశాలకు, రూ.3 కోట్లు ఆస్పత్రికి మెయింటినెన్స్ నిధులు మంజూరు అయ్యాయని, వాటికి టెండర్లు పిలిచామని ఇఇ కలెక్టర్‌కు వివరించారు. టెండర్లు ఆలస్యం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన పనులు చేయించాలని కలెక్టర్ ఇఇ ని ఆదేశించారు. ఆయా హెచ్ ఓడిలను సంప్రదించి ఏ పనులు అవసరమో వాటిని చేయించాలని సూచించారు. స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్, క్యాత్‌లాబ్ ఇన్‌స్టాలేషన్, డయాగ్నొస్టిక్ ల్యాబ్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. నవంబర్ ఆఖరు లోపు స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ పనులు పూర్తి అవుతాయని, క్యాత్ లాబ్ ఇన్‌స్టాలేషన్ 2, 3 రోజుల్లోపు పూర్తి అవుతుందన్నారు. డయాగ్నొస్టిక్ ల్యాబ్‌ను సోమవారం లోపు స్వాధీనం చేస్తామని ఇఇ తెలిపారు. డయాగ్నొస్టిక్ ల్యాబ్ లో టెస్ట్ లు చేయడానికి అన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని ఆయా విభాగాల హెచ్ఓడిలు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రంగా రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ సుధాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య, ఎపిఎస్ఎమ్ఐడిసి ఇఇ శివకుమార్, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ ఆర్ ఎం ఓ డా హేమనలిని, వివిధ విభాగాల హెచ్ఓడిలు పాల్గొన్నారు.

వర్సిటీ పోస్టులు

భర్తీ అయ్యేనా..?

- నవంబర్ 20 వరకు దరఖాస్తుల స్వీకరణ
- 30న అభ్యర్థుల జాబితా ప్రకటన
- ఆర్‌యులో 103, ఉర్దూ వర్సిటీలో 63

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వర్సిటీలో టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మరో ఆరు నెలల్లో ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఇప్పుడు టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా స్క్రీనింగ్ టెస్టును ఎపిపిఎస్‌సి నిర్వహించనుంది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాలనుసారం కర్నూలు జిల్లాలోని రాయలసీమ యూనివర్సిటీ , ఉర్దూ యూనివర్సిటీలు టీచింగ్ పోస్టుల భర్తీకు నోటిఫికేషన్ విడుదల చేశాయి. రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో 103 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల కాగా ఉర్దూ యూనివర్సిటీ పరిధిలో 63 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. కొత్తగా ఏర్పాటయిన క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో దాదాపుగా 49 టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నియమించిన కమిటీకి వర్సిటీ ఉన్నత అధికారులు నివేదించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి కూడా పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని వర్సిటీ ఉన్నతాధికారులు నివేదించారు. ప్రస్తుతం ఈ రెండు వర్సిటీలకు విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం నవంబర్ 20 వరకు అభ్యర్థులు నుండి దరఖాస్తులను స్వీకరిస్తారు. నవంబర్ 30న అభ్యర్థుల జాబితాను వర్సిటీ ఉన్నతాధికారులు ప్రకటిస్తారు. వర్సిటీలు ప్రకటించిన జాబితాలపై డిసెంబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. డిసెంబర్ 8వ తేదీన తుది జాబితాను వర్సిటీలు ప్రకటిస్తాయి. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలు నిర్వహించనుంది. స్లీపింగ్ టెస్ట్ పరీక్ష నిర్వహణ తేదీని మాత్రం ఎక్కడ ప్రకటన చేయలేదు. వాస్తవానికి వర్సిటీల్లో అనేక సంవత్సరాలుగా టీచింగ్ ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ కాకుండా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహించింది. ఈ పోస్టుల భర్తీకి ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటుచేసి పోస్టుల రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఈ కమిటీ నివేదిక అందజేసిన కొన్ని నెలలపాటు పక్కన పెట్టేసి ఇప్పుడు హడావిడిగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల కూడా అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలోగా స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలు నిర్వహించి పోస్టులకు ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తే తప్ప భర్తీ కాదు. లేకపోతే ఎన్నికల నోటిఫికేషన్ రాగానే పోస్టుల భర్తీ ప్రక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉంది. త్వరత గతిన పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రాయలసీమ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు 64, అసోసియేట్ ప్రొఫెసర్లు28, ప్రొఫెసర్లు 11, ఉర్దూ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు 35, అసోసియేట్ ప్రొఫెసర్లు 18 ప్రొఫెసర్లు తొమ్మిది పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది.

విజయమే లక్ష్యంగా..

సమన్వయంతో ముందుకు...

- టిడిపి, జనసేన సమావేశంలో నేతలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నంద్యాల జిల్లాలలో టిడిపి జనసేన పార్టీలు సమన్వయంతో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదామని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు, జనసేన సమన్వయ కమిటీ ఇన్‌ఛార్జి చింత సురేష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు మౌర్యఇన్ లో ఉమ్మడి కర్నూలు, జిల్లాల తెలుగుదేశం పార్టీ, జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో ఉమ్మడి టిడిపి, జనసేన నేతలు పాల్గొని మాట్లాడారు. టిడిపి కర్నూలు నంద్యాల జిల్లాల ఇన్చార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి, నాయకులు ఎన్ఎండి ఫరూక్, కేయి ప్రభాకర్ నియోజకవర్గాల ఇన్చార్జీలు గౌరు చరిత రెడ్డి , గౌరు వెంకట రెడ్డి, టిజి. భరత్, కెఇ. శ్యాంబాబు, ఆకేపోగు ప్రభాకర్, జయ నాగేశ్వర్ రెడ్డి, బిసి జనార్ధన్ రెడ్డి, మీనాక్షి నాయుడు, తిక్కారెడ్డి, ధర్మవరంసుబ్బారెడ్డి, భూమా బ్రహ్మానంద రెడ్డి, భూమా జగత్ విఖ్యాత రెడ్డి మాట్లాడారు. అనంతరం నార చంద్రబాబు అక్రమ కేసులో న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి, జనసేన నేతలతో కలిసి స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు కాలువ శ్రీనివాసులు

ఒపిఎస్ అమలు పోరాటానికి మద్దతు ఇవ్వండి

- సిపిఎం బృందానికి యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టదాయకంగా మారిన సిపిఎస్ , జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఒపిఎస్ అమలకు జరిగే పోరాటానికి మద్దతు ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు ఇతర నాయకులు సిపిఎం ప్రతినిధి బృందాన్ని కోరారు. కర్నూలులో జరిగిన సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ప్రారంభానికి విచ్చేసిన సిపిఎం పోలీస్ బ్యూరో సభ్యులు అశోక్‌థావలె , ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, వి.కృష్ణయ్య బృందానికి యుటిఎఫ్ జిల్లా కమిటీ తరపున వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్,ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్ ,రాష్ట్ర కౌన్సిలర్ యెహోషువా,జిల్లా కార్యదర్శి బి.నవీన్ పాటి, బెళగల్ ప్రధానకార్యదర్శి హనుమన్న, క్రిష్ణగిరి మండల ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కె.మోహన్ ,జి.రాముడు, రామకృష్ణ, జిల్లా కౌన్సిలర్ ఏ.టి.తిమ్మన్నలు ఉన్నారు. సమాజానికి నష్టదాయకంగా ఉన్న జాతీయ విద్యా విధానం , నూతన పెన్షన్ విధానంలను రద్దు చేయాలని ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటానికి రాజకీయంగా మద్దతునివ్వాలన్నారు. దేశవ్యాప్తంగా విద్యను ప్రైవేటీకరించే విధంగా మతతత్వీకరించే విధంగా ,కేంద్రీకరించే విధంగా రాజ్యాంగ విలువలను తూట్లు పొడుస్తూ వివిధ రంగాల ప్రజలకు విద్యను అందనివ్వకుండా చేసే అసమానతలు పెంచే జాతీయ విద్యా విధానం(ఎన్ ఈ పి-2020) ను రద్దు చేయాలన్నారు. గత ఐదేళ్లగా ఉపాధ్యాయులు ఉద్యోగులకు అపార నష్టం కలిగిస్తూ రాజ్యాంగ హక్కును కాలరాస్తూరన్నారన్నారు. ఈ సందర్భంగా అశోక్ థావలే , ఎంఎ గఫూర్ మాట్లాడుతూ ఈ విధానాలను తాము మొదటి నుండి వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికే పార్లమెంటు లోపల వెలుపల అనేక ఆందోళనలు చేపట్టామన్నారు. వాటి రద్దుకోసం ఉద్యమిస్తున్న వారికి చిత్తశుద్ధితో సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ధర్మశీల హెల్త్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలి

డిఎంహెచ్ఒకు డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కర్నూలులో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ధర్మశీల హెల్త్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, నగేష్ జిల్లా నాయకులు రంగప్ప కర్నూలు మండల నాయకులు సురేష్ డిఎంఅండ్‌హెచ్ఒ రామ గిడ్డయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ హాస్పిటల్ కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండటం వెనుక దాగి ఉన్న పరమార్థం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. జిల్లాలో పరిమిషన్ లేకుండా నిర్వహిస్తున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లావైద్యాధికారి దృష్టికి తెచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. పత్తికొండలో అనిమతిలేని అన్ క్వాలిఫైడ్ నకిలీ దంత వైద్యులు చికిత్స ఇవ్వడం ద్వారా ప్రజల ప్రాణాలు పోతే జిల్లా అధికారులు పర్యవేక్షించి ఇప్పటిదాకా ఎలాంటి యాక్షన్ తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్పిటల్స్, లేబరేటరీలపై , ధర్మశీల హెల్త్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ క్లినిక్‌లు ,మెడికల్ ల్యాబ్ స్కానింగ్ సెంటర్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిఎంహెచ్ఒ కార్యాలయం ముందే నిరవధిక ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని రాతన గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను డిటి డబ్ల్యూఒ శివ ప్రసాదు మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో సౌకర్యాలు భోజన వసతులపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రత్యేక తరగతులను తీసుకొని వారికి చదువు పట్ల ఆసక్తి కనపరిచే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాముడు, ఇన్చార్జి వార్డన్ మాధవి, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం భోజన వసతులను ఆయన పరిశీలించారు.

చంద్రబాబుకు బెయిల్- టిడిపి శ్రేణుల సంబరాలు

గూడూరులో బాణసంచా కాలుస్తున్న టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో కోర్టు మధ్యంతర బెయిలు మంజూరు రావడంతో పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి శ్రేణులు కల్లూరు అర్బన్ నంద్యాల చెక్‌పోస్టు వద్ద బాణ సంచా కాల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. గౌరు దంపతుల స్వగృహం మాధవి నగర్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకుంటూ, బాణాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజీ గంగాధర్ గౌడ్,

చంద్రబాబు బెయిల్ మంజూరుతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కె. నంద్యాల నాగేంద్ర, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్‌కె. బషీర్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. కర్నూలు అసెంబ్లీ టిడిపి పార్టీ ఇన్చార్జ్ టిజి. భరత్ కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జీ అకెపోగు ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హజరయ్యారు. పందిపాడు గ్రామంలో మధ్యంతర బెయిల్ రావడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో బాణసంచా పేల్చి నినాదాలు చేస్తూ చంద్రబాబు ఆరోగ్యంగా సంపూర్ణ ఆరోగ్యంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని వాళ్లు కోరారు.

పసుపులలో దస్తగిరి ఆధ్వర్యంలో సంబరాలు

బితాండ్రపాడులో టిడిపి సంబరాలు

కర్నూలు క్రైమ్ : చంద్రబాబు నాయుడుకు బెయిలుపై విడుదలైన సందర్భంగా కర్నూలు మండలం బి.తాండ్రపాడు సర్పంచు ఆకుపోగు జయన్న ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. జయన్న మాట్లాడుతూ ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు.

పసుపులలో టిడిపి నాయకుల సంబరాలు : చంద్రబాబుకు మధ్యంతర బెయిలు లభించిన నేపథ్యంలో కర్నూలు మండలం, పసుపులలో కోడుమూరు నియోజకవర్గ టిడిపి యువ నాయ కులు దస్తగిరి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు బాణాసంచాను పేల్చి మిఠాయిలను పంచి పెట్టారు. టిడిపి నాయ కులు బీసన్న, పూడూరు బాష, సమీరా, మగ్బూల్, అర్జున్, రాఘవేంద్ర, మధు, నవీన్, ఎల్లారెడ్డి, గనిమియా, పాపొడు, హమీద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతాపరుగు

జెండా ఊపి ప్రారంభించిన కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్‌పి జి. నాగబాబు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ :

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల చివరి రోజు సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జాతీయ సమైక్యతను చాటుతూ జిల్లా పోలీసు యంత్రాంగం యూనిటీ రన్‌ను కార్యక్రమాన్ని కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఐక్యతా పరుగు జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై రాజ్‌విహార్ కూడలి వరకు కొనసాగింది. ఎపిఎస్‌పి 2వ బెటాలియన్ పోలీసు సిబ్బంది బయలుదేరి రాజ్ విహార్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడికి చేరుకున్న సివిల్, ఎఆర్, ఎపిఎస్‌పి పోలీసు సిబ్బందిచే ఎఆర్ అడిషనల్ ఎస్‌పి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్‌పి మాట్లాడారు. అస్టిసెంట్ కమాండెంట్ లు ఎస్.ఎమ్.బాషా, శ్రీనివాసులు, ఎపిఎస్‌పి డిఎస్‌పి భక్తవత్సలం, సిఐలు గుణశేఖర్ బాబు, పవన్ కుమార్, రామయ్యనాయుడు, నాగశేఖర్, జాన్సన్, ఆర్ఐలు పోతలరాజు, వివిఎస్. రమణ, శివారెడ్డి, పైడిరాజు, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, నారాయణ, సాయికుమార్, ప్రసాద్, రవికుమార్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు కృషి చేద్దాం : కమిషనర్

కర్నూలు కార్పొరేషన్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ ఐక్యతకు కృషి చేద్దామని కమిషనర్ ఏ .భార్గవ తేజ అన్నారు. మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని కమిషనర్ ఎ .భార్గవ్ తేజ, నగర పాలక ఓల్డ్ కౌన్సిల్ హాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం నగర పాలక ఉద్యోగులందరూ 'జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ' తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వేణుగోపాల్, ఆర్వో జునీద్, మేనేజర్ చిన్న రాముడు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

45వ వార్డులో మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహిస్తున్న టిజి.భరత్

గెలిపించి పనితీరు చూడండి : టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించి పనితీరు చూడాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ అన్నారు. నగరంలోని 45వ వార్డు అశోక్ నగర్‌లో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైనా వారి పింఛన్లు తీసివేశారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులకు తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. టిడిపి వస్తే అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమం ఉంటుందన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే సమస్యలన్నీ తీరుస్తానని చెప్పారు. చంద్రబాబుకు బెయిల్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయనకు న్యాయం తప్పకుండా జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు. నేతలు సుంకన్న, సుందర రాజు, లక్ష్మన్న, ప్రభాకర్, రాముడు, నాగరాజు, సుధాకర్, రవి, ఆంజనేయులు,రమణ, రాం ప్రసాద్ పాల్గొన్నారు

సాగునీరిచ్చి పంటలను కాపాడండి

- నియోజకవర్గంలోని ఆయకట్టు రైతుల మొర

ప్రజాశక్తి - సి బెళగల్

తుంగభద్ర డ్యామ్ నుండి సాగునీరు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని నియోజకవర్గానికి చెందిన ఆయకట్టు రైతులు తుంగభద్ర దిగువ కాల్వ ఇంజినీర్ అధికారులతో మొరపెట్టుకుంటున్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయకట్టు రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా తుంగభద్ర డ్యామ్‌లో 207 టీఎంసీల నీటిసామర్థ్యంలో కేవలం 35 టీఎంసీలు మాత్రమే ఉన్నాయన్న సాకుతో కోడుమూరు నియోజకవర్గంలోకి నీళ్లు రాని పరిస్థితి నెలకొందని తెలిపారు. కోడుమూరు, బెళగల్, బురాన్ దొడ్డి, మారం దొడ్డి, కృష్ణదొడ్డి, బైతోలి, పోలకల్, పులకుర్తి, బ్రాహ్మణదొడ్డి ఎల్లెల్సీ ఆయకట్టులో 53 వేల ఎకరాలుందని, ఎగువ ప్రాంతాలైన ఎమ్మిగనూరు, ఆదోని 1, ఆదోని -2 డివిజన్లకు మాత్రం 400 నుండి 600 క్యూసెక్కుల నీటిని అందిస్తుండగా దిగువకు చుక్క నీరు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉల్లి, మిర్చి, వేరుశెనగ, కంది వంటి పంటలు మాత్రమే చేతికందే దిశగా ఉన్నాయని, మిగతా పంటలు ఎండిపోతున్నాయని, స్పందించే నాధులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించినా ఫలితం కానరావడం లేదని, ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వారం బందీ పద్ధతిలో కనీసం రావాల్సిన వాటా నుండి10 వేలఎకరాలకు140 క్యూసెక్కుల నీరిస్తే పంటలు చేతికందుతాయని తెలిపారు

ప్రజలకు అందుబాటులోకి సేవలు

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గోనెగండ్ల

గ్రామాల్లోని ప్రజలకు అన్ని సేవలను అందుబాటులో ఉంచడం, సంక్షేమ పథకాలను అందించడమే వైసిపి ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో రూ.38.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.23.90 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అగ్రహారం గ్రామంలో వివిధ సేవలందించేందుకు నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించేందుకు రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే ప్రజలకు నాణ్యమైన వైద్యమందించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. వైసిపి నాయకులు టి.బందే నవాజ్, భాస్కర్ రెడ్డి, గిరీష్ రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, ఎఒ హేమలత, మండల వైద్యాధికారిని రంగ రవళి, సర్పంచి రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి తాటికొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత

- ఎంఇఒ రామాంజనేయులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గ్రామాల్లో బాల్యవివాహాలను నియంత్రించడం అందరి బాధ్యత అని ఎంఇఒ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు సమీపంలో ఉన్న జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలపై ప్రిన్సిపల్ పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఇఒ రామాంజనేయులు హాజరయి మాట్లాడారు. విద్యార్థులు, యువత గ్రామాల్లో జరిగే బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమ్మాయిలకు చిన్న వయసులో పెళ్లి చేస్తే పుట్టే పిల్లలు మానసిక వికలాంగులుగా పుడతారని చెప్పారు.

హుండీ ఆదాయం రూ.3,73,10,010

- శ్రీమఠం మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం హుండీ ఆదాయం రూ.3,73,10,010 నగదు రూపంలో వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మంత్రాలయం చేరుకున్న భక్తులు కానుకల రూపంలో హుండీలో వేసిన ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. దేవదాయ, ధర్మాదాయ శాఖాధికారులు, శ్రీమఠం అధికారులు, సేవాదారుల సమక్షంలో 35 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు చెప్పారు. నగదు రూపంలో రూ.3,73,10,010 రాగా, బంగారం 60 గ్రాముల 300 మిల్లీగ్రాములు, వెండి 1396 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్ పాల్గొన్నారు.

అందని హౌసింగ్ బిల్లులు

- లబోదిబోమంటున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి - హోళగుంద

మాట్లాడుతున్న లబ్ధిదారులు

ప్రధాన మంత్రి గ్రామీణ యోజన పథకం కింద ముంజూరైన ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతున్నా సకాలంలో బిల్లులు అందక పోవడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. మండలంలోని సులువాయి గ్రామానికి చెందిన వన్నూరప్ప, సేకప్ప, చిదానంద, నాగప్పలు మంగళవారం ఎంపిడిఒ కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకం కింద గతేడాది ఏప్రిల్‌లో ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. కేవలం కొందరికి రూ.70 వేలు, మరికొందరికి రూ.35 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వాపోయారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతున్నా హౌసింగ్ అధికారులు బిల్లులు సకాలంలో చెల్లించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం నిర్ణయించిన ఇంటి విలువ రూ.1.80 లక్షలు ఉన్నప్పటికీ ఇంతవరకు మిగిలిన బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పుడు మాట మారుస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం నిధుల కొరత ఉందని హౌసింగ్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. సిమెంటు, ఇనుము అప్పులు చేసి కొనుగోలు చేశామని తెలిపారు. ఇంకా మేస్త్రీలకు, కూలీలకు డబ్బులు ఇవ్వాల్సి ఉందన్నారు. హౌసింగ్ అధికారులు స్పందించి బిల్లులు ముంజూరు చేయాలని కోరారు. లేకపోతే హౌసింగ్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అరెస్టుతో చంద్రబాబుపై ఆదరణ తెలిసింది

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

- చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రపంచ వ్యాప్తంగా ఆయనపై ఉన్న ఆదరణ తెలిసిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. మంగళవారం చంద్రబాబుకు కండిషన్ బెయిల్ మంజూరు కావడంతో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధిపై ఒక విజన్ ఉన్న చంద్రబాబును కక్ష సాధింపుతోనే అరెస్టు చేశారని తెలిపారు. ఆయన అరెస్టు వల్ల ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, అదే చంద్రబాబుపై ఆదరణకు నిదర్శనమని చెప్పారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు బూదూరు మల్లికార్జున రెడ్డి, ఎల్లారెడ్డి, అశోక్ రెడ్డి, చావిడి వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, గోపాల్ రెడ్డి, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ వట్టేప్ప గారి నరసింహ, నాగేష్, జ్ఞానేష్, ఈరన్న, తిక్కస్వామి గౌడ్, మారెప్ప, హండే హనుమంతు పాల్గొన్నారు. **కోసిగి**లోని వాల్మీకి సర్కిల్‌లో బాణసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. టిడిపి మండల కన్వీనర్ జ్ఞానేశ్, భరద్వాజ్ శెట్టి, నాడిగేని అయ్యన్న, వక్రాని వెంకటేష్, నాడిగేని రంగన్న, కొండగేని వీరారెడ్డి, రవితేజ శెట్టి, మాదేవా, నర్సిరెడ్డి, గవిగట్టు ఈరయ్య, శ్రీనివాసులు, నారాయణ, ఉరుకుందు, బసవ, నరసింహులు, హనుమంతు, హుసేని పాల్గొన్నారు. **ఆదోని**లోని ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర టిడిపి నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. సోమవారం టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడారు. ఇది ప్రజా విజయమని, బాబు కోసం పోరాటం చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. నాయకులు రంగస్వామి నాయుడు, ఆరెకల్ రామకృష్ణ, బాలాజీ, కృష్ణారెడ్డి, మల్లికార్జున, వీరేష్, సలకలకొండ ప్రతాపరెడ్డి, దొడ్డనకేరి శివప్ప, 1వ వార్డు ఇన్‌ఛార్జీ వెంకటేష్, మాజీ ఎంపిటిసి రంగన్న, తెలుగు రైతు నాయకులు అయ్యన్న ఉన్నారు. అలాగే టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ గాజుల చంద్రశేఖర్, మురళీ, వడ్డేమాన్ గోపాల్, కర్నూలు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రామకృష్ణ, సాధిక్ వలీ, బాబురావు, లక్ష్మి కాంత్ రెడ్డి, చిరంజీవి, పరమేష్, రాఘవరెడ్డి, జయరాం, శ్రీనివాసులు, నరసప్ప, ఖాదర్, బాష, శాంతరాజు, వీరేష్, భరత్ కుమార్ ఉన్నారు. **ఆస్పరి**లో టిడిపి ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ, టిడిపి మండల మాజీ కన్వీనర్ ఎస్.తిమ్మన్న, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, నాయకులు సంజన్న, సతీష్, దుబ్బన్న, ఈశ్వర్, తెలుగు యువత నాయకులు రాఘవేంద్ర, వీరేష్, బాలు, మారేష్, మహానంది, హంపయ్య, తమన్న, లోకేష్ పాల్గొన్నారు. **దేవనకొండ**లోని టిడిపి కార్యాలయం ముందు నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, నాయకులు ఉచ్చీరప్ప, బడి గింజల రంగన్న, మాలిక్, రాజశేఖర్ గౌడ్, బండ్లయ్య, నాగరాజు గౌడ్, వెలమకూరు సర్పంచి భాస్కర్, రాజా సాబ్, చాంద్, మాబాష, రాముడు, గోవిందు పాల్గొన్నారు. **ఆలూరు**లో టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ సర్కిల్‌లో బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు భాస్కర్, సురేంద్ర, ఎల్లప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లో కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు గాంధీ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహం ఎదుట బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, టిడిపి కురువ సాధికారిక కమిటీ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు అడ్వకేట్ కెటి.మల్లికార్జున, టిడిపి నందవరం మండల నాయకులు ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండల నాయకులు బనవాసి శ్రీకాంత్ రెడ్డి, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, నాగరాజు, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, గోరా బాషా, ఆఫ్గాన్ వలీబాష, జోహార్ అబ్బాస్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, అల్వాల ప్రసాద్, ఎస్.సాల్మన్, జాలవాడి ఏసన్న, వన్నెల మోష పాల్గొన్నారు. **హాలహర్వి**లోని బస్టాండ్ వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. సర్పంచి మల్లికార్జున, అసుంది శ్రీధర్, వెంకటేశ్వర రెడ్డి, మారుతి పాల్గొన్నారు.

మంత్రాలయంలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ఆస్పరిలో...

హాలహర్విలో...

ఆదోనిలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు

3న ఆదోనిలో జాబ్ మేళా

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 3న ఉదయం 9 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. సిటీఈసి ప్రయివేట్ లిమిటెడ్, ఆస్ట్రో స్టీల్, ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్, మీటుభాష, అమర్ రాజా గ్రూప్స్, శ్రీరామ్ చిట్స్ లైఫ్ ఇన్స్యూరెన్స్, ఎస్‌కె బయో ఎంటర్‌ప్రైజెస్, రేడియట్ సెల్కాన్ ఎలక్ట్రికల్ ప్రయివేట్ లిమిటెడ్, నవభారత్ ఫర్టిలైజర్ లిమిటెడ్, ఫ్లిప్కార్ట్, ఎజిటిఆర్ఎస్ ఐడిఎఆర్‌టి ప్రయివేట్ లిమిటెడ్, జిఎంఆర్ ఎకో అల్యూమినియం ప్రయివేట్ లిమిటెడ్, ఆటో సెన్స్ కంపెనీలో 640 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. మిషన్ ఆపరేటర్లు, అసెంబ్లీ ఆపరేటర్, టెక్నీషియన్ ప్రాసెస్ అసోసియేట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, డెలివరీ బాయ్స్, సీనియర్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డ్స్, వాయిస్ ప్రాసెస్ తదితరుల ఉద్యోగాలకు పది, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18-45 ఏళ్ల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులన్నారు. ఆయా ఉద్యోగాలను బట్టి జీతం నెలకు రూ.10,000 నుంచి రూ.28,200ల వరకు ఉంటుందన్నారు.

'కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమం'

ప్రజాశక్తి- దేవనకొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేయాలని ఎఐటియుసి మండల గౌరవాధ్యక్షులు ఎం.నరసరావు కోరారు. ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్‌లోని ఎఐటియుసి కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరించారు. ఎఐటియుసి పతాకాన్ని హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి డి.గోపాల్ ఆవిష్కరించారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ మండల నాయకులు రామాంజనేయులు, రవికుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బడే సాహెబ్, ఎఐటియుసి మండల నాయకులు వెంకటేష్, మురళీ, గంగన్న, చిన్న, స్టాలిన్, గంగన్న, లక్ష్మణస్వామి పాల్గొన్నారు. **ఆస్పరి**లోని బస్టాండ్ దగ్గర రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షి, ఎఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి, హమాలీ సంఘం అధ్యక్షులు హనుమంతు, కార్యదర్శి జైపాల్, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, ఎఐటియుసి నాయకులు చంద్రశేఖర్, గోవిందు, రామకృష్ణ పాల్గొన్నారు.

చిప్పగిరి పి హెచ్‌సిలో నిరుపయోగంగా 108 వాహనం

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి ప్రభుత్వాస్పత్రిలో 108 వాహనం నిరుపయోగంగా మిగిలిపోయింది. 108 వాహనం పని చేయడం లేదా అని అక్కడ ఉన్న పిహెచ్‌సి సిబ్బందిని అడగగా ఈ వాహనానికి 5 లక్షల కాలపరిమితి అయిపోయిందని, అందుకోసమే పక్కన పెట్టినట్లు తెలిపారు. బస్సు సౌకర్యం లేని 9 గ్రామాల ప్రజలు ఆస్పత్రికి రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 108 వాహనం నిరుపయోగంగా ఉంటే సంబంధిత అధికారులకు ఎవరికీ పట్టడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఆస్పత్రికి వచ్చిన వారు మాట్లాడుతూ... చిప్పగిరిలో ఒక 108 వాహనం పని చేస్తోందని, మిగిలిన ఇంకో వాహనం నిరుపయోగంగా ఉందని తెలిపారు. దీనికి కూడా అధికారులు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెస్తే ప్రజల అవసరాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న 108 వాహనానికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

పిహెచ్‌సి ఆవరణలో నిరుపయోగంగా ఉన్న 108 వాహనం

అందరూ బాగుండాలన్నదే జగన్ ఆశయం

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా బాగుండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సంత మార్కెట్ ఆవరణంలో ఎంపిడిఒ మణిమంజరి అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయి మాట్లాడారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. దీని ద్వారా పేదలు వైద్య సేవలు పొంది, ఉచితంగా మందులు పొందారని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం కొందరిని కర్నూలుకు కూడా పంపిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ప్రజల సేవకే అంకితమైన రాంపురం రెడ్డి సోదరుల తరపున రానున్న ఎన్నికల్లో నాలుగో సారి తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వైద్య సేవలు పొందుతున్న వారితో ముచ్చటించి వైద్య సేవలపై అభిప్రాయం తెలుసుకున్నారు. ఐసిడిఎస్ అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, గర్భిణులకు నిర్వహించిన సీమంతంలో ఆశీస్సులు అందించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి భీమయ్య, ఉపసర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి జి.వెంకటేష్, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, నాయకులు శివకుమార్, జనార్ధన్ రెడ్డి, వికెసి.రఘు, తహశీల్దార్ చంద్రశేఖర్, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. **హోళగుంద** మండలంలోని మర్లమడికి గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. 357 మంది రోగులను గుర్తించి వారికి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఎంపిడిఒ సుహాసినమ్మ, ఇఒఆర్‌డి చంద్రమౌళీశ్వర గౌడ్, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ షఫీ, వైసిపి నాయకులు రమేష్, చంద్రశేఖర్, బీరప్ప పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ఆటోలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

నిబంధనలను ఉల్లంఘించిన ఆటో డ్రైవర్లపై చర్యలు

ప్రజాశక్తి - ఆస్పరి

నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆటోల్లో అధిక ప్రయాణికులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లపై చర్యలు తప్పవని ఎస్ఐ వరప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం ప్రజాశక్తి దినపత్రికలో 'పరిమితికి మించి ఆటోలో ప్రయాణం' అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్డుపై నడుపుతున్న ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కిస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్న ఆటో డ్రైవర్లపై మండిపడ్డారు. ప్రమాదాలకు గురైతే వారి జీవితాలు నాశనం అవుతాయన్నారు. జాగ్రత్తగా ఆటోలు నడుపుకోవాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలను ఉల్లంఘించే ఆటోలకు జరిమానా నిమిత్తం ఆర్‌టిఒ వద్దకు పంపారు.

అదుపుతప్పి ప్రయివేట్ స్కూల్ బస్సు బోల్తా

ప్రజాశక్తి - కోసిగి

మంత్రాలయం శ్రీవైష్ణవి స్కూల్‌కు చెందిన బస్సు బోల్తా పడిన సంఘటన సాతునూర్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. బస్సు బోల్తా పడిన వెంటనే స్థానికులు భయాందోళనకు గురయ్యారు. విద్యార్థులు ఎవరూ లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం విద్యార్థుల కోసం సాతునూర్ గ్రామానికి వెళ్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. బస్సు డ్రైవర్ వెంకటేష్‌కు స్వల్ప గాయాలయ్యాయని సమాచారం.

బోల్తా పడిన ప్రయివేట్ స్కూల్ బస్

8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

- వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు

ప్రజాశక్తి-ఆలూరు

కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఈనెల 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కోరారు. మంగళవారం జూనియర్ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థి, యువజన సంఘం సమావేశం నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైనా, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం 32 మంది ప్రాణ త్యాగం చేశారని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణకు మోడీ ప్రభుత్వం పూనుకోవడాన్ని దారుణమని తెలిపారు. ప్రయివేటీకరణను నిరసిస్తూ జరుగుతున్న పోరాటం ఈనెల 8 నాటికి వెయ్యి రోజులు అవుతుందని చెప్పారు. వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడం, 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. లాభాలు వస్తున్నా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రయివేటీకరించాలనే ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీకి అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరిస్తే చూస్తూ ఊరుకబోమని హెచ్చరించారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్నా ఇంతవరకు అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తాయని అన్నారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, అధ్యక్షులు పోతురాజు, మండల ఉపాధ్యక్షులు గిరి మూర్తి, హరికృష్ణ, మండల సహాయ కార్యదర్శి మహేష్, బసవరాజు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అకీరా నందన్, జగదీష్, ప్రశాంత్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ, మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఎఐవైఎఫ్ జిల్లా సభ్యులు రమేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు విక్రమ్, ఈశ్వర్, నరసింహా, వీరేష్, మంజు, రంగస్వామి పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

ప్రజాశక్తి - కౌతాళం

స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని ఐక్యత దినోత్సవంగా మంగళవారం స్థానిక ప్రతిభ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి మాట్లాడారు. దేశభక్తి, ధైర్య సాహసాలను, దేశానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అంతటి గొప్ప ఆదర్శ మూర్తుల అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండాలని, ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న విజ్ఞాన రంగంలోనూ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ ఉన్నతంగా ఎదిగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల పర్యవేక్షకులు రాజు, జయలక్ష్మి, ఉపాధ్యాయులు రామలక్ష్మి, పరమేష్, శిరీష, ముంతాజ్, సునీల్, శ్రీను పాల్గొన్నారు. **ఆదోని**లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ మురళీ మోహన్ రెడ్డి అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ సురేష్, అధ్యాపకులు అయ్యప్ప, యుగంధర్ రెడ్డి, జోనాథన్, వెంకట్రామి రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. **హోళగుంద** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడులు నిర్వహించారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఎంఇఒ సత్యనారాయణ, ఇఒఆర్‌డి చంద్రమౌళీశ్వర గౌడ్, సిఆర్‌పిలు రేణుక, తుకారాం, పాల్గొన్నారు.

కౌతాళంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది

హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. పట్టణంలోని ద్వారక టాకీస్ సమీపంలో ఉన్న హోటల్‌లో తినుబండారాలను పరిశీలించారు. బిర్యానీలో కలర్ మోతాదుకు మించి వేస్తున్నారని, పరిసరాలు పరిశుభ్రంగా లేవని జరిమానాలు విధించారు. వెల్కమ్ హోటల్‌కు రూ.3 వేలు, మిల్ట్రీ హోటల్‌కు రూ.2 వేలు, ఉషా స్టార్ హోటల్‌కు రూ.2 వేల చొప్పున జరిమానా విధించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్, శ్రీనివాసులు, మంజునాథ, మేస్త్రి మహబూబ్ బాషా ఉన్నారు.

'కోసిగయ్య' పూజారులపై చర్యలు తీసుకోవాలి

- ఆలయ ధర్మకర్త మురళీ దొర

ప్రజాశక్తి - కోసిగి

కోసిగిలోని కోసిగయ్య గుడి పూజారులపై చర్యలు తీసుకోవాలని ఆలయ ధర్మకర్త మురళీ దొర కోరారు. పూజారులు గొడవలు పడుతూ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తుండడంతో పంచాయితీ కాస్త గ్రామ పెద్దల దగ్గరకు చేరింది. ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు, రైతులు మంగళవారం ఆలయాన్ని పరిశీలించారు. తాగి పడేసిన కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, మద్యం గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు దేవాలయ ప్రాంగణంలో చూసి పూజారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం నుంచి పూజారులు దేవాలయంలో మద్యం సేవిస్తున్నారన్న విమర్శలు తేటతెల్లమయ్యాయని తెలిపారు. దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్న పూజారులను వెంటనే తొలగించి వారి స్థానంలో బ్రాహ్మణ పూజారులను ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆంజనేయ స్వామి కోసిగయ్య గుడి దేవాలయంలో ఆలయ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మురళీ దొర, కొండగేని వీరారెడ్డి, హనుమయ్య, పెద్ద లవకుశ, శివారెడ్డి, మాధవరెడ్డి, మునోడు, హుసేని మాట్లాడారు. పూజారుల పంచాయితీ రోజురోజుకు మితిమీరి పోతోందని, గతంలో కూడా పలుమార్లు ఇలాంటి పంచాయితీలు చేశామని తెలిపారు. దేవాలయం అభివృద్ధి కన్నా వారి ఆస్తిపాస్తులు, స్వామి వారికి ఇచ్చిన కానుకలపైనే శ్రద్ధ ఉందని, స్వామివారికి పూజలు చేయడంలో పూజారులకు శ్రద్ధ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాన్ని ఇంటిగా మార్చుకొని పూజారులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దేవాలయంలో మద్యం తాగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తేరుబజారు మైదానంలో ఉన్న కోసిగయ్య దేవాలయానికి సంబంధించిన దుకాణాల నుంచి బాడుగ రూపంలో లక్షలాది రూపాయలు వస్తున్నా ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. గుడి శిథిలావస్థకు చేరిందని, వర్షాలు వస్తే లోపల తడిసి గర్భ గుడ్డిలోకి నీరు వస్తున్నాయని తెలిపారు. ఎండోమెంట్ అధికారులు సైతం ఏమీ పట్టనట్టుగా వ్యవహరించడం దారుణమన్నారు. ఎండోమెంట్ అధికారులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

మాట్లాడుతున్న ఆలయ ధర్మ కర్త, గ్రామస్తులు

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : ALUR
E.P.No. 11 OF 2021 IN O.S.No.128/2016
Between:
1) BoyaPundukuraEramma & 11 others ... DHRS
-Versus-
1.Boya Venkoba
2. BoyaDasariGovindu
3.Boya DasariVenkateswariu ... JDRS

To,
JDR No.1
BoyaVenkoba S/o Late Govindu Hindu, aged 60 years, Cultivator, Resident of Near Satyanarayana Swamy Temple, Boyageri Street, Adoni

NOTICE TO JDR1

Whereas the above named DHRS filed the above suit for recovery of the suit claim against the JDRS 1 to 3. The above E.P. is posted for service of notices to above said JDR1 through the publication. So, You JDR1 is hereby summoned to attend before this Hon'ble court on **24.11.2023 at 10.30 AM** either in person or through an advocate and answer the said claim, otherwise the matter will be decided exparte.

(BY ORDER OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, ALUR)

Smt. S.Bala Triveni,
Advocate, Adoni

IN THE COURT OF THE PRLINCIPAL JUNIOR CIVIL JUDGE: ADONI
O.S. No. 40/2021
IN
EP. No. 32/2022
Bet:
T. Ranganna ...D.hr
Vs
Srinivasulu ....J.Dr
To,
General public at large

Take notice that the schedule plot which is vividly mentioned in the schedule has got for sale into public auction. Those who want to participate in the public auction which will be held on. 02.11.2023 at 10.30 am before the aforesaid court.

A. RAJESH KUMAR
Advocate for D.Hr.

Schedule

Land situated in the registration district of Kurnool and Sub-registration dist of Adoni. With in the village limits of Kallibavi Village at Adoni Mandal with the following Particulars.

Survey No. 391/A — **Extent** 484 Sq. Yards
BOUNDARIES
East : Dodla Govindu Land
West : Remaining of Exe land
North : Road
South : Narayana Reddy, Janardha Reddy lands

ఆత్మకూరులో సిపిఎం ప్రజారక్షణభేరి బస్సుయాత్రకు స్వాగతం పలుకుతూ కోలన్నలు ఆడుతున్న చిన్నారులు

బిజెపిని వ్యతిరేకించే వారికే మద్దతు

- సిపిఎం ప్రణాళికను ఆదరించాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్/ఆత్మకూరు

బిజెపికి వ్యతిరేకంగా పోరాడే వారికి మద్దతు ఇస్తామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్ పిలుపునిచ్చారు. సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర మంగళవారం రెండో రోజు నంద్యాల జిల్లాలో సాగింది. నందికొట్కూరు, ఆత్మకూరు మీదుగా నంద్యాల వరకు సాగిన యాత్ర అనంతరం కడప జిల్లాలోకి ప్రవేశించింది. తొలుత సిపిఎం ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర కర్నూలు నుండి నంద్యాల జిల్లా నందికొట్కూరుకు చేరుకుంది. యాత్ర బంద సభ్యులకు సిపిఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. బస్టాండ్ నుంచి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పటేల్ సెంటర్లో సభ నిర్వహించారు. అనంతరం యాత్ర ఆత్మకూరుకు చేరుకుంది. చక్రం హోటల్ నుంచి పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆత్మకూరులో చిన్నారులు ప్రదర్శించిన కోలాటం అందరిని ఆకట్టుకుంది. నందికొట్కూరు, ఆత్మకూరులో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడకుండా నిర్బంధం ప్రదర్శిస్తున్నారన్నారు. ఇందిరా గాంధీనే ఓడించిన ప్రజలకు జగన్ ఎంత అని వ్యాఖ్యానించారు. కార్పొరేషన్లకు నిధులు లేకుండా ఎలా అభివద్ధి చెందుతారన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే ఎప్పుడు వస్తారో తెలియదని, ఆత్మకూరుకు ఏమి అభివద్ధి జరిగిందో చెప్పండని ప్రశ్నించారు. నవంబర్ 15న విజయవాడలో బహిరంగ సభ నిర్వహించి ప్రజా ప్రణాళికను విడుదల చేస్తున్నామని, దానిని ప్రజలందరూ బలపరచాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని చెప్పేందుకే బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. నందికొట్కూరులో సిపిఎం రాష్ట్ర నాయకులు శివ నాగరాణి, ఉమా మహేశ్వర రావు, ఆత్మకూరులో దయా రమాదేవి, భాస్కరయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఉద్యోగులకు, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను తీసుకువస్తుందని, విద్యుత్ డిస్కంలను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పి ప్రజలపైన మోయలేని భారాలను విధిస్తుందన్నారు. నందికొట్కూరు సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు, ఆత్మకూరు సభకు సిపిఎం జిల్లా నాయకులు స్వామన్న అధ్యక్షత వహించారు. బస్సు యాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏసురత్నం, సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి రణధీర్, జిల్లా నాయకులు నరసింహా నాయక్ పాల్గొన్నారు.

బస్సు యాత్ర బందానికి వినతులు...

బస్సు యాత్ర బందానికి పలువురు వినతి పత్రాలు సమర్పించారు. నందికొట్కూరు బిఆర్ ఆర్ నందు కొట్టాలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇప్పించాలని వినతిపత్రాన్ని సమర్పించారు. మిడుతూరు మండలంలో భూమి పట్టాలు ఇచ్చారు కానీ భూములను చూపించాలని, నందికొట్కూరు మున్సిపాలిటీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. అంగన్వాడి, ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, డప్పు కళాకారులకు గుర్తింపు కార్డు, రూ.5వేల పింఛన్ ఇవ్వాలని వినతి పత్రాలు సమర్పించారు.

నందికొట్కూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

ఆత్మకూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

సిపిఎం నేతలకు గ్రామ రెవిన్యూ సహాయకులు వినతి

ప్రజాశక్తి - నంద్యాల : సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర నంద్యాల చేరుకున్న సందర్భంగా గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ, నాయకులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్‌కు వినతి పత్రం అందచేశారు. గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందిపల్లి నాగేష్, భూపాల్, గౌరవ సలహాదారులు నాగరాజు, కోశాధికారి రామసుబ్బయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు అబ్దుల్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేతలకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకు

రాష్ట్రంలోనే వైసిపి, టిడిపి పులులు.. మోడీ వద్ద గ్రామ సింహాలు

- నంద్యాల బహిరంగ సభలో ఎం ఏ.గఫూర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైసిపి, టిడిపిలు రాష్ట్రంలో సింహాలు, పులులు, మోడీ దగ్గర గ్రామ సింహాలు, పిల్లులు అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్ విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర మంగళవారం నంద్యాల పట్టణంలోకి ప్రవేశించింది. నంద్యాల జివి మాల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంఎ.గఫూర్ మాట్లాడారు. ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్నదమ్ముళ్లాగా ఉండే ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి లబ్ధిపొందాలని చూస్తుందన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగి పోయిందన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మతాల పేరుతో ప్రజల మధ్య తగదాలు సష్టిస్తుందని, ప్రజలు ఐక్యంగా ఉండటం మోడీకి ఇష్టం లేదని విమర్శించారు. వారు ఐక్యంగా ఉంటే తమ ఆటలు సాగవని, అందుకే ప్రజల్లో మత చిచ్చు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి , చంద్రబాబు నాయుడు సిఎం సీటు కోసం కొట్లాడుతున్నారు తప్ప ప్రజా సంక్షేమం కోసం కాదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్కీమ్ వర్కర్లకు సంక్షేమ పథకాలను వర్తింపజేయడం లేదని, రూ.పదివేలతో స్కీం వర్కర్లు ఎలా బతకుతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రూ.10 వేలతో ఒక నెల బతకగలరా అని నిలదీశారు. నంద్యాల ప్రాంతంలో నీటి వనరులు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు అసమర్థత వల్ల ఉపయోగించుకోలేక పోతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విభజన సందర్భంగా హైదరాబాద్ ప్రభుత్వ భవనాల నుండి రూ.500 కోట్ల పైగా ఎపికి రావాల్సి వాటా కెసిఆర్‌కు దారదాత్తం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర నాయకులు మామహేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలు రాష్ట్రంలో అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ విమర్శించారు. అంబాని, ఆదానిలకు ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు దయా రమాదేవి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బేటి బచావో బేటి పడావో అన్న నినాదం నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఆకర్షణీయంగా మారిందని విమర్శించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.నాగరాజు, పట్టణ నాయకులు టి.మద్దులు, డి.లక్ష్మణ్, ఎస్.మస్తాన్ వలి, జిల్లా నాయకులు శివరాం, రత్నమయ్య శ్రీనివాసమూర్తి రామరాజు షేభారాణి పాల్గొన్నారు.

నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

సంజామల : బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సంజామల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కమలాపురి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తులసి శ్రీరెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, సంజామల గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి, ముక్కమల్ల శిలారెడ్డి, ముక్కమల మాజీ సర్పంచి పోచ వెంకటరామిరెడ్డి, ముదిగేడు ఎంపిటిసి శేఖర్ రెడ్డి, బొందలదిన్నె శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాలలోని 13వ వార్డులో 165వ రోజు కౌన్సిలర్ కాల్వ సరస్వతి, కాల్వ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, జాకీర్ హుస్సేన్, వార్డు నాయకులు టైలర్ శివ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఎస్ ఎన్ కద్రి, చిలుకల గురునాద్, శిరిగిరి రమేష్, అడ్వకేట్ మాధవరెడ్డి, సత్యనారాయణ, దేవక్క, ఆర్‌వి సుబ్బారెడ్డి, శంకర్ నాయక్,గెలివి రామకష్ణ, మనోహర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, అల్లాబకస్, అధికారులు పాల్గొన్నారు.

రాయలసీమకు 350 టిఎంసిలు కేటాయించాలి

- మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : గ్రేటర్ రాయలసీమ జిల్లాలకు 350 టిఎంసిల నీటిని కేటాయించే విధంగా నిర్ణయం తీసుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు లేకపోవడంతో సాగునీటి కష్టాలు మొదలై రైతుల్లో తీవ్ర ఆందోళన ఉందన్నారు. ఈ సమస్యపై, రాయలసీమ కరువుపై మొక్కుబడిగా ప్రకటనలు చేస్తున్నారే తప్ప పరిష్కారానికి కృషి చేసే వారే లేరన్నారు. కృష్ణా జిల్లాలపై మనవంతు వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సమయంలో 800 టిఎంసిల కృష్ణా నీటిలో 512 టిఎంసిలు ఎపికి, 298 టిఎంసిల నీటిని తెలంగాణకు కేటాయించినట్లు చెప్పారు. గ్రేటర్ రాయలసీమలోని ఆరు జిల్లాలకు ఈ 512 టీఎంసీల నీటిలో వాటా ఎంత అని గత టిడిపి ప్రభుత్వం తేల్చి చెప్పలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా జీవో జారీ చేసి స్పష్టత ఇవ్వాలన్నారు. 512 టీఎంసీలలో 350 టీఎంసీలు రాయలసీమకు కేటాయించే విధంగా నిర్ణయం తీసుకోవాలని, తాత్సారం చేస్తే సమస్య తీవ్రతరం అవుతుందని, భవిష్యత్తులో నీటి యుద్ధాలు తప్పవని హెచ్చరించారు.

మాట్లాడుతున్న గంగుల ప్రతాపరెడ్డి

16 నాటు తుపాకులు, 3 బ్యారెళ్లు స్వాధీనం

- 18 ముద్దాయిలు అరెస్ట్
- అహోబిలం గ్రామంలో కార్డన్ సెర్చ్ తనిఖీలు : జిల్లా ఎస్పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆళ్లగడ్డ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలోని అహోబిలం గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 16 నాటు తుపాకులు, 3 బ్యారెళ్లు స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి కె.రఘు వీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఎస్‌పి జి.వెంకటరాముడుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడారు. ఎఎస్‌పి పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ సిఐ పి.హనుమంతనాయక్, ఎస్సై టి.నరసింహులు, సిబ్బంది ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఐదు పార్టీలుగా విడిపోయి అహోబిలం గ్రామాన్ని చుట్టుముట్టి తనిఖీలు నిర్వహించారన్నారు. తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పారిపోయాడని, 18 మంది వ్యక్తులను ఆదుపులోకి తీసుకొని వారి నుండి 16 నాటు తుపాకులు, 3 బ్యారెళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరు ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా నాటు తుపాకులను కలిగి ఉన్నారని, వారిని అరెస్టు చేసి ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మొక్కలి ఆంజనేయులు, నరసింహ, గుజ్జారి శేఖర్, ఉదయగిరి నారాయణ, ఎం.శివ, పులి పాములేటి, కంబంపాటి నాగరాజు, మోకుల రామాంజనేయులు, కాకి హరి, కాకి రామాంజనేయులు ఏ అంజి, కొమ్మి అంకన్న, రాగి పాములేటి, వరికుంట్ల నారాయణ, సౌరం వీరయ్య, కొమ్మి ప్రభాకర్, సౌరం ఆంజనేయులు, కొమ్మి రామ క్రిష్ణ, ఇండ్ల తిరుపతి ఉన్నారని తెలిపారు. మొక్కల చంటి అనే వ్యక్తి పారిపోయినట్లు చెప్పారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్న ఆళ్లగడ్డ ఎస్‌డిపిఒ బి.వెంకట రామయ్య, రూరల్ సిఐ పి.హనుమంత నాయక్, అర్బన్ సిఐ ఎం.రమేశ్ బాబు, సిరివెళ్ల సిఐ వంశీధర్, కోయిలకుంట్ల సిఐ రామాంజనేయులు, సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోషకాహార లోపం ఉన్న గర్భిణులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్స్ వంద శాతం పంపిణీకి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సిడిపిఒలు, అంగన్‌వాడీ సూపర్వైజర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రతిరోజు పోషకాహారం తినేలా చూడాలని, లేనిపక్షంలో పోషణ కిట్స్ ఇళ్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరు, అత్మకూరు మండలాల్లో ప్రీ స్కూల్ హాజరు తక్కువగా వుందని, నెల రోజుల్లో హాజరు పూర్తిస్థాయిలో వుండాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో గ్రామీణ ఆరోగ్య పోషక పారిశుధ్య రోజువారీ కార్యక్రమం పటిష్టంగా అమలు పరిస్తే 30 శాతం సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు సంబంధిత సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం భేటీ బచావో బేటి పడావో పోస్టర్‌ను ఆవిష్కరిచారు. సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి నిర్మల, అన్ని నియోజకవర్గాల సిడిపిఒలు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

భేటీ బచావో బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, పిడి తదితరులు

ఘనంగా చౌడేశ్వరి దేవి జాతర

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం గ్రామంలో దసరా ముగిసిన తర్వాత చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఊర జాతర మంగళవారం వైభవంగా జరిగింది. ఈ సదర్భంగా గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుండి చౌడేశ్వరి అమ్మవారికి బోనకుండ తీసుకెళ్లి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామానుజన్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

మారెమ్మ ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలం పెద్ద వెంతుర్ల గ్రామం ఎస్సీ కాలనీలో టిటిడి శ్రీవాణి ట్రస్టు వారి రూ. 10 లక్షల నిధులతో సమరసత సేవ సభ్యుల పర్యవేక్షణలో నూతనంగా నిర్మించిన మారెమ్మ తల్లి ఆలయాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో గ్రామాల్లో నూతన ఆలయ నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, సమరసత సేవ సంఘం అధ్యక్షుడు లాయర్ మాధవరెడ్డి, డి శ్రీనివాసులు, పెద్దవెంతుర్ల నాయకులు వెంకటేశ్వరరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, తిరుపెం రెడ్డి, కొండారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కమ్మవారిపల్లె సర్పంచి కొండయ్య, ఆర్ శ్రీనివాసులు, సర్పంచ్ కొండయ్య, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఎర్రగుడి వేపర్ల వెంకటేశ్వర, సర్పంచి కంబగిరి స్వామి, గోర్విమానుపల్లె జగన్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరరావు మాదిగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సతీమణి పూజలు

పెద్ద వెంతుర్ల గ్రామంలో జరిగిన మారెమ్మ దేవత ప్రతిష్టా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మవారిపల్లె మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఎంవి.శివ రామిరెడ్డి, సిపి చెన్నారెడ్డి, ద్వారక నాథ రెడ్డి, లేపాక్షిరెడ్డి, పి.ఆదినారాయణ, రామాంజనేయులు, వెంకట్ శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న బిసి ఇందిర

మహానంది హుండీ కానుకలు లెక్కింపు

ప్రజాశక్తి - మహానంది

మహానంది దేవస్థాన అభిషేక మండపంలో ఉభయ అలయాల హుండీలలో భక్తులు 32 రోజుల్లో చెల్లించిన కానుకలను మంగళవారం లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 29 లక్షల 31 వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, పర్యవేక్షకులు వేంకటేశ్వరుడు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బి.నాగ భూషణం, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్లు పాల్గొన్నారు.

యూనిఫామ్‌తో రాలేదని..

- విద్యార్థులను బయటికి పంపిన ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్

ప్రజాశక్తి - అవుకు

అవుకు పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మంగళవారం విద్యార్థులు యూనిఫామ్ ధరించి రాలేదని బయటకు పంపిన వైనం చోటుచేసుకుంది. ఐటిఐ కళాశాలలో సుమారు 300 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందులో సుమారు 100 మంది విద్యార్థులు దాకా యూనిఫామ్ ధరించి రాకపోవడంతో ప్రిన్సిపల్ నాగరాజు, ట్రైనింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు వారిని బయటికి పంపించారు. ఈ విషయంపై విలేకరులు ప్రిన్సిపల్, ట్రైనింగ్ ఆఫీసర్‌ను సప్రందించగా వారు దురుసుగా మాట్లాడుతూ విద్యార్థులను యూనిఫాం వేసుకోమని పదేపదే చెబుతున్నా పట్టించుకోకుండా అలాగే వస్తున్నారని, వారికి గట్టిగా బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో ఇండ్లకు పంపించామన్నారు. ఈ విషయంపై కొందరు విద్యార్థులు మాట్లాడుతూ యూనిఫామ్ ధరించి రావాలని ఎవరూ చెప్పలేదన్నారు. కొందరు నిరుపేద విద్యార్థులు ఉన్నారని, వారికి రెండు జతల యూనిఫామ్ కూడా లేదని, కేవలం ఒక యూనిఫామ్ మాత్రమే ఉందని, మొదటి తప్పుగా భావించి వదిలి వేయాలని బ్రతిమలాడినా బయటికి పంపించారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - రుద్రవరం

తమతోపాటు చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. వివరాలు.. రుద్రవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌లో ఆర్.నాగులవరం గ్రామానికి చెందిన చౌడుదిన్నె నరసింహ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మరణ వార్త తెలుసుకున్న తోటి మిత్రులు అంకాలయ్య, మహబూబ్ బాషా, దస్తగిరి, శీను ,రంజిత్, వెంకటనారాయణ, పెద్దిరాజుతోపాటు మరో 30 మంది కలిసి రూ.75 వేలు నగదును నరసింహ భార్య రవణమ్మకు అందజేశారు. ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబ సభ్యులకు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న తోటి మిత్ర బృందం సభ్యులు

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

సిఎం సహాయ నిధి వరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం అని నందికొట్కూరు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఎమ్మెల్యే వారి కార్యాలయంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ శుకూర్, తూడిచర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, వైసీపీ నాయకులు విశ్రాంత పోలీసు అధికారి పెరుమాళ్ళ జాన్, తమ్మడపల్లి విక్టర్, తర్తూరు హనుమంత్ రెడ్డి, జీవన్, సుందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

కౌన్సిల్‌లో 12 అంశాలకు ఆమోదం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నందు 12 అంశాలు ఆమోదం తెలిపినట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. మంగళ వారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం నందు 12 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని, ముఖ్యంగా కొత్త బస్టాండ్ వెనకాల టెన్నిస్ కోర్ట్ ఏర్పాటు చేయుటకు, ఆటోనగర్, గుత్తి రోడ్డు నందు మంచినీటి పైప్‌లైన్‌కు ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్‌లు కొత్రికె హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,డిఈ రసూల్,ఏఈ సురేష్,శానిటేషన్ అధికారులు,రెవిన్యూ అధికారులు,హౌసింగ్ అధికారులు,ఎలక్ట్రికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్

టిడిపి నేతల సంబరాలు

గౌరు వెంకట రెడ్డికి మిఠాయిలు తినిపిస్తున్న టిడిపి నాయకులు

బేతంచెర్ల : బాణసంచా పేల్చి సంబరాలు జరుపుతున్న టిడిపి నాయకులు

ప్యాపిలి : సంబరాలు జరుపుకున్న టీడీపీ నాయకులు

ప్రజాశక్తి - విలేకరులు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టులో మధ్యంతర బెయిల్ రావడంతో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున్న సంబరాలు జరుపున్నారు. ర్యాలీలు నిర్వహించి టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొన్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలో టిడిపి కార్యాలయంలో, పటేల్ సెంటర్లో నందికొట్కూరు ఇంచార్జ్ గౌరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు అన్ని తొలగి మచ్చలేని చంద్రునిలా వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, జయసూర్య, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, ముత్తు జావలి, ఎస్ఎండి జమీల్, రసూల్ ఖాన్, పలుచాని మహేశ్వర్ రెడ్డి, బి.జనార్ధన్,లాయర్ జాకీర్ హుస్సేన్, ఖాతా రమేష్ రెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పాణ్యం వేణుగోపాల్, బాలకృష్ణ ఫ్యాన్స్ ప్రెసి డెంట్ తిమ్మారెడ్డి, మాసూమ్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ప్రభు కుమార్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.రాజన్న, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** టిడిపి మండల నాయకులు శివారెడ్డి మధుసూదన్ రెడ్డి, చిన్న పుల్లారెడ్డి, నాగశేషన్న యాదవ్, మోహన్ యాదవ్, మల్లారెడ్డిల ఆధ్వర్యంలో టిడిపి నేతలు కొత్తపల్లిలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ గణముల పుల్లన్న, రాముడు, పోత నారాయణ, శంకర్ రెడ్డి, బాలు నాయక్, ఆచారి, వెంకటేశ్వర గౌడ్, మల్లయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **వెలుగోడు పట్టణంలో..** టిడిపి కార్యాలయం నుండి మదీనా మసీదు సెంటర్ వరకు బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు పట్టణ టిడిపి అధ్యక్షులు ఖలీలుల్లా ఖాన్, మోమిన్ రసూల్, హిదాయత్ అలి ఖాన్, అమీర్ హంజా, ముజీబ్ పాల్గొన్నారు. **చాగలమర్రి :** చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో చాగలమర్రి పట్టణంలో రాష్ట్ర టిడిపి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్‌బాష ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. పాతబస్టాండ్, గాంధీ సెంటర్, పెద్దమకానం,ముత్యాలపాడు బస్టాండు ప్రాంతాలలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు కొలిమి హుసేన్‌వళి, కొలిమిషరీఫ్, షాబులు తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావడంతో టిడిపి నాయకులు బస్టాండ్ ఆవరణలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి, రామ్మోహన్ యాదవ్, చిన్న సుంకయ్య, నాగేంద్ర, సుదర్శన్,రామాంజినేయులు, మల్లికార్జున,సత్యం,కోదండ రామయ్య, వెంగలాం పల్లె వెంకటేశ్వర రెడ్డి,బ్యాంకు శీను, ఎస్కెవలి, ఆర్సీ మద్దిలేటి బాల రంగన్న తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బెల్‌పై విడుదల కావ డంతో నందికొట్కూర్ టిడిపి మాజీ ఇంచార్జి బండి జయరాజ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా బండి జయరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిరెడ్డి, రంగస్వామి, నరసింహులు, మధు శేఖర్, బాలరాజు, రంజిత్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** గౌడ్ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో కారుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు గోవింద్ రెడ్డి మాట్లాడారు. టిడిపి నాయకులు జెట్టి వేణుగోపాల్, రాజేంద్ర రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **గడివేముల:** మండలంలోని దుర్వేసి,బిలకల గూడూరు, గడివేముల, కే బోల్లవరం, మంచాలకట్ట, ఎల్కే తండా, ఉండుట్ల గ్రామాలలో భారీగా బాణసంచా కాలుస్తూ టిడిపి కార్యకర్తలు అభిమానులు నాయకులు కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల్లో టిడిపి నాయకులు మంచాల కట్ట మురళీమోహన్ రెడ్డి, దుర్వేసి కృష్ణ యాదవ్, శ్రీనివాస యాదవ్, మాజీ సర్పంచ్ అంగజాల భారతి, టిడిపి మహిళా అధ్యక్షురాలు పల్లవి, బొల్లవరం సుభద్రమ్మ, బిలకల గూడూరు ఫరూక్, కాలిక్ మరిగా అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. **బేతంచర్ల :** టిడిపి కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు టిడిపి నేతలు ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లి రమేష్, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబిన్, వాణిజ్య కమిటీ ప్రధాన కార్యదర్శి మహేష్, కౌన్సిలర్ రాంగోపాల్, రామాంజనేయులు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, వంశీకృష్ణ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. నాయకులు లింగం వెంకట రంగనాయకులు, జంగా వెంకటేష్ రెడ్డి, అల్లడి శేఖర్, రాజశేఖర్ రెడ్డి, డిష్ వెంకటసుబ్బయ్య, గంతి శ్రీనివాసులు, సురేష్, చిన్న కంబలూరు శ్రీనివాసులు మజ్జిగ చంద్ర, ప్రహ్లాదుడు గౌడు, సుబ్బయ్య గౌడు, దస్తగిరి, నాగయ్య, హుస్సేనయ్య, పౌలు, చిటికెల ప్రసాద్, స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని టిడిపి కార్యాలయం నుండి పాత బస్టాండ్ సమీపం వరకు నాయకులు కార్యకర్తలు ర్యాలీగా వచ్చి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజు పాలెం భూషన్న, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం ,నాయకులు అన్వార్ సాహెబ్, టిప్ టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, లాయర్ నాగేంద్ర రెడ్డి, రేగటి నాగిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **పాణ్యం :** టిడిపి శ్రేణులు మండల వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జయరామి రెడ్డి,అమర సింహా రెడ్డి,లాయర్ బాబు, రంగ రమేష్, ఇప్ప సుధాకర్, రమణమూర్తి, ఇప్ప సుధా కర్, ఖాదర్, పుల్లారెడ్డి, వెంకటాద్రి, దుబాయ్ శీను తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నాయకులు టైలర్ వెంకట్ రాముడు, గోపాల్, విజయ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చాగలమర్రి : సంబరాలు జరుపుతున్న టిడిపి నాయకులు

రుద్రవరం : అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో సంబరాలు టిడిపి నాయకులు

బనగానపల్లె : బాణసంచా పేలుస్తున్న టిడిపి నాయకులు, మిఠాయిలు పంపిణీ చేసుకుంటున టిడిపి నాయకులు

అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

గ్రామాలాభివృద్ధికి గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు కృషి చేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం నాడు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి నల్లకాల తిరుపాలమ్మ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే గ్రామాల్లో ఏలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి గురించి, ఇంకా చేయాల్సిన పనుల గురించి ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి, ఎంపిటిసీలు, పార్టీ మండల ప్రెసిడెంట్, సర్పంచులు, కో ఆప్షన్ మెంబర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారికి కృషి : చైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

కౌన్సిల్ సాధారణ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

నందికొట్కూరు పట్టణంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్‌లు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్కు నందు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఒకటో వార్డు కౌన్సిలర్ పాటిపోగు చిన్న రాజు మాట్లాడుతూ గత సంవత్సరం క్రిస్మస్ పండగ సందర్భంగా సిఎస్ఐ పాలెం ఏబీఎన్ పాలెం లో ట్రాక్టర్ కేటాయించారని ఈ సంవత్సరం కూడా కేటాయిస్తే బాగుంటుం దని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. 17వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ 16 ,17వ వార్డులలో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. 15వ వార్డు కౌన్సిలర్ కే కృష్ణవేణమ్మ మాట్లాడుతూ వీధులలో మెట్లు పడగొట్టి క్లీన్ చేసి రోజులు గడుస్తున్నా కాంట్రాక్టర్ పనులు చేపట్టడం లేదని, కాలనీల్లోని మహిళలు దుర్భాషలాడుతున్నారని చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. కౌన్సిలర్లు తమ తమ వార్డు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

అభివృద్ధి కావాలంటే వైసిపి పోవాలి : టిడిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మహిళా శక్తి కార్యక్రమంలో మాట్లాడుతున్న గంగాదేవి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని మహిళాశక్తి శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ గంగాదేవి అన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు వీకర్ సెక్షన్ కాలనీలో జరిగిన మహిళా శక్తి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. అన్నివర్గాలకు లాభం చేకూర్చేలా త్వరలోనే మరొక టిడిపి మేనిఫెస్టో రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి సుబ్బారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, మైనార్టీ నాయకుడు జాకీర్ ఖాన్, టిడిపి జిల్లా నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, వెంకటలక్ష్మి, అరుణమ్మ, సుజాత మహిళలు పాల్గొన్నారు.

22వ వార్డులో 'బాబు ష్యూరిటి- భవిష్యత్తు గ్యారంటి'

కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

నందికొట్కూరు: బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని మున్సిపాలిటీ 22 వార్డులో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి. రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు రాష్ట్రంలో పెరిగిన ధరలపై అవగాహన కల్పించారు. రాబోవు ఎన్నికలలో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్దుల రాజన్న, పుష్ప రాజు, ప్రేమ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

సమాజ సేవలోనే సంతృప్తి : చైర్మన్

ప్రజాశక్తి - బేతంచర్ల

ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి కోసం తోడ్పాటు అందించడం సంతృప్తినిస్తుందని బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు బేతంచర్ల పట్టణం సంజీవ్ నగర్ కాలనీకి చెందిన వికలాంగులైన వారికి పట్టణానికి చెందిన వన్నూరు సాహెబ్ సహకారంతో చాకలి మద్ద య్యలకు నడవడానికి వాకర్‌ను చైర్మన్ సెలబ్రిటీ చేతుల మీదుగా అందిం చారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం ఆచారి, కో ఆప్షన్ ఎల్లయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల హక్కుల సాధనకు పోరాడాలి'

ప్రజాశక్తి - ఆత్మకూర్

దేశంలో కార్మిక చట్టాలకు ప్రమాద ఏర్పడిన సందర్భంలో కార్మికులందరూ ఏకమై హక్కుల సాధనకై పోరాటం చేయాలని ఏఐటిసి జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గౌడ్ సెంటర్‌లో జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బిజెపి కార్మిక హక్కులను కాలరాసే విధంగా పరిపాలన కొనసాగిస్తో ందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, సిపిఐ పాములపాడు మండల కార్యదర్శి వి ప్రసాద్, ఏఐటి యుసి తాలూకా అధ్యక్షులు ఎస్ అత్త ఉల్లా చాంద్ బాషా, ప్రసాద్, మా బాష, ఓబులేసు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - బేతంచర్ల

సోమయాజుల పల్లె నుండి డోన్ వరకు నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 340బిలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించి రైతులకు న్యాయం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్నా అధ్యక్షతన నేషనల్ హైవే పనులు జరిగే ప్రదేశం (హెచ్ కొట్టాల) నందు నందు ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండానే ఎన్.హెచ్ కాంట్రాక్టర్ అధికార మదంతో పనులు ప్రారంభించడం దారుణమన్నారు. అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బేతంచెర్ల మండలంలో సుమారు దాదాపుగా 311 మంది రైతులు తమ భూమిని కోల్పోయి ఎలాంటి జీవనోపాధి లేక మరోవైపు పంటను వేసుకోలేక రోడ్డున పడే పరిస్థితి నెలకొనిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి నేషనల్ హైవే పనులను పరిశీలించి రైతులకు చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్పందించిన నేషనల్ హైవే 340బి (పి.ఆర్.ఓ) అన్నారావు సమస్యను రైతులకు న్యాయమైన నష్టపరిహారాన్ని చెల్లించేం దుకు హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎర్రగుడి రాముడు, మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంతర్జాతీయ వేదికలపైన సత్తా చాటుతున్నారని, ఇది ఎంతో గర్వంగా ఉందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్‌లోని శ్రీశాంతి నికేతన్ సీబీఎస్సీ విద్యాసంస్థలో కరస్పాండెట్ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 31వ నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ అండర్ స్టాండింగ్ ఎకోసిస్టం ఫర్ హెల్త్ అండ్ వెల్బేయింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై ఘనంగా ప్రారంభించారు. అలాగే సివి రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన వివిధ రకాల ప్రయోగ నమూనాలను ఎమ్మెల్యే తిలకించి ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిలుగా జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా తమ ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. ఇటీవల రాష్ట్రం నుండి అమెరికా దేశానికి వెళ్లిన విద్యార్థులలో ఒకరైన నంద్యాల పట్టణానికి చెందిన ఓ లారీ డ్రైవర్ కుమార్తె రాజేశ్వరి అంతర్జాతీయ వేదికపై తన సత్తాను చాటిందన్నారు. అత్యుత్తమ విశ్వవిద్యాలయాలల్లో, ఐక్య రాజ్యసమితి వేదికల్లో ప్రభుత్వ బడుల్లో చదివిన జగనన్న ఆణిముత్యాలు మెరవడం గర్వంగా ఉందన్నారు. వీరిని మిగతా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని మరింత రాణించాలని కోరారు. శ్రీశాంతినికేతన్ సీబీఎస్సీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల విజ్ఞాన సముపార్జనకు ఎంతో దోహదం చేస్తాయని, స్కూల్ కరస్పాండెంట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బ్రహ్మం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

ఇంటి వద్దకే వైద్య సేవలు

పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌పిజి పాలెం సచివాలయం -1 నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందుతన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలుకూరు గ్రామం సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య పరీక్షలను ఎమ్మెల్యే పరిశీలించారు. పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో 1052 వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి గురు ప్రసాద్, సర్పంచ్ హేమలత ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి, నాయకులు కామిని బాలుడు, వెంకటేశ్వర్లు యాదవ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. కొలిమిగుండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కంటి వెలుగు కింద కళ్లద్దాలు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ స్టాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పేరం సత్యనారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయర్ మహేశ్వర్ రెడ్డి, పేరం సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజకుమార్, నందిపాడు సర్పంచి ఆర్.గురివి రెడ్డి, ఎంపిడిఒ ప్రసాద్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాల పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు.కంటి సమస్యలతో ఉన్న వారికి పరీక్షల అనంతరం ఎమ్మెల్యే కంటి అద్దాలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ పురందర్ కుమార్, మున్సిపల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి, వైసిపి నాయకులు కిరణ్, లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న జడ్పి చైర్మన్ పాపిరెడ్డి

ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నంద్యాల జిల్లా మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో ఈనెల 3న నుండి 5వ తేదీ వరకు కర్నూలు పట్టణంలోని రావూరి గార్డెన్స్ నందు జరగబోవు ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను నందికొట్కూరు శాసనసభ్యులు తొగురు ఆర్థర్ తన కార్యాలయం నందు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ శుకూర్, తూడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, మత్స్య శాఖ అధికారి భరత్ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్